వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 31 జూలై 2024

ఏఆర్ సిబ్బంది సంక్షేమానికి చర్యలు

- ఏఆర్ పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ

కడప క్రైం, జులై 30, ప్రభాతవార్త:

ఏఆర్ పోలీసు సిబ్బంది సంక్షేమానకి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఏఆర్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గార్డు విధులు, ఎస్కార్ట్ విధులు, వ్యక్తిగత భద్రతా అధికారులు నిర్వహించే సిబ్బంది వివరాలు ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావును అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌వమెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు, ఏఆర్ డీఎస్పీ ముళీధర్, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, ట్రైటస్, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

హరోం...హర అంటూ సుబ్రమణ్యస్వామి కావిళ్ళు

రామసముద్రం, జులై 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసిన చంద్రశేఖర్‌స్వామి ఆలయంలో శ్రీవల్లీదేవసేన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో కావిళ్ళు ఎత్తిన భక్తులు హరోం..హర మురగన్ అంటూ నినాదాలతో దేవాలయం దద్దరిల్లింది. మంగళవారం సుబ్రమణ్యంస్వామి షష్టికావడంతో చిన్నా, పెద్ద, పిల్లలు భక్తితో కావిళ్ళు మోసారు.అర్చకులు అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి స్వామిని దర్శనభాగ్యం కల్పించారు. అలాగే తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో కావిల మహోత్సవం కనుల పండగలా నిర్వహించారు. స్వామికి ఉపవాదీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు వస్త్రాలు ధరించినకావిళ్ళను పూజించి వాయిద్యాల నడుమ వేల్ మురగన్ అనంటూ స్వామి దీక్షతో గ్రామనుంచి స్వామిదర్శనం కోసం వెళ్లి అక్కడ ముడుపులు చెల్లించనున్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు మండలంలోని భక్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కబ్జాలలో.... ఇక టీడీపీ వంతు

ప్రభుత్వ ఆస్థులు కాపాడడంలో అధికారుల నిర్లక్ష్యం

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కబ్జాలకు అడ్డాగా మారుతున్న బద్వేలు

దూర ప్రాంతాలనుంచి కబ్జాలు చేసేందుకు బద్వేలుకు వలస

బద్వేలు, జూలై 30 (ప్రభాతవార్త) :

నిన్నటి వరకు బద్వేలులో వైసీపీ నాయకులు కబ్జాలు చేస్తుంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించారు. ప్రభుత్వాలు మారాయి. మేము కూడా కబ్జాలు చేస్తామని టీడీపీ నాయకులు కబ్జాలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆస్తులన్ని కబ్జాకు గురవుతుంటే అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఎక్కడా జరిగి ఉండదు. ఒక్క బద్వేలులోనే ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురవుతుంటే చూస్తుండడంతో ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులు పలుకుబడి ఉన్న బడాబాబులు బద్వేలుపై కన్నేసి ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసేందుకు పథకాలు పన్నుతున్నారు. మహమ్మద్ కాలనీ ప్రాంతంలో అనేక ప్రభుత్వ ఆస్తులు గురైనా పట్టించుకునే నాథుడే లేడు. ఈ మధ్య కాలంలో మహమ్మద్ కాలనీ చివరి బాగమైన కొండవద్ద టీడీపీ నాయకులు కన్నేశారు. రూము కూడా వేసుకున్నట్లు తెలుస్తోంది. చెన్నంపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 1581లో ప్రభుత్వ ఆస్తిని కాపాడేందుకు గతంలో అధికారులు హెచ్చరిక బోర్డులు వేస్తే వాటిని తొలగించారు. రెవెన్యూ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు కూడా కొండవద్ద ఉన్న 70 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వాటిని తొలగించి ఈ రోజు కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికారులు వేసిన హెచ్చరిక బోర్డులు తొలగిస్తే కఠినమైన ఆంక్షలు ఉంటాయని వాటిని తొలగించడమే కాకుండా తర్వాత ఎవరు తొలగించారనేదానిపై కూడా అధికారులు సమాచారం సేకరించడంలో పూర్తిగా విఫలమవడమే కాకుండా పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆస్థులను కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది చీమ చిటుక్కుమంటే ఆ ప్రాంతంలోకి వెళ్లి పేదలను బెదిరించే వారు ఈరోజు ఇంత పెద్దఎత్తున కబ్జాలకు పాల్పడుతుంటే లక్షల రూపాయల ప్రభుత్వ ఆస్థిని కాజేస్తుంటే ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కబ్జాదారులతో కుమ్మక్కయారా లేక చూసి చూడనట్లు ఉండేందుకు మామూలు తీసుకుంటున్నారా అనేది తెలియాల్సి ఉంది. దీనికితోడు రెవెన్యూ డివిజన్ అధికారి, మండల అధికారులు ప్రభుత్వ ఆస్తులపై ఎందుకు దృష్టిపెట్టడం లేదో అర్థం కావడంలేదు. ఒకపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రత్యేక చట్టాలు తేవడమేకాకుండా కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక ప్రణాళిక తయారు చేస్తుంటే స్థానికంగా కబ్జాలకు అధికారులే ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు అంటున్నారు. నిన్నటివరకు వైసీపీ నాయకులు వేశారు మేమెందుకు చేయకూడదని టీడీపీ నాయకులు కూడా ప్రభుత్వ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటిపై కన్నేసి కొన్ని ప్రాంతాలో కబ్జాలకు యత్నిస్తున్నట్లు సమాచారం. బద్వేలు జిల్లాలోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రాంతం విశాలమైన డీకేటి భూ బాగం ఉన్న ఈ ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుంచి కబ్జాలకు ప్రయత్నిస్తున్న నాయకులు అనేక మంది ఉన్నారు.

కొంతమంది బడాబాబులు వారి పలుకుబడితో ఈ ప్రాంతంలో కబ్జాలు చేసి మా వెనుక నాయకులు ఉన్నారని చెప్పు కుంటూ తిరుగుతున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో కబ్జాదారులు పెట్రేగి పోతున్నారు. బద్వేలు కబ్జా లకు అడ్డా అన్నట్లుగా రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన ప్రాంతంగా గత 5 సంవత్సరాలుగా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కబ్జాలు జరుగు తూనే ఉన్నాయి. వీటిని అరికట్టే నాథుడు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులదే

ఎమ్మెల్యే నండ్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జూలై 30, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే నండ్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజా వేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేర్చడంలో అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. ముఖ్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంపై ప్రజలకు చేర్చడంలో అధికారులు విఫలం చెందారన్నారు. ప్రతి అధికారి గ్రామాలను సందర్శించి రైతులతోనూ ప్రజలతోనూ ముఖా ముఖిగా మాట్లాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహణ కల్పించి వారికి లబ్ది చేకూరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ గతంలో ప్రజలకు అవగాహణ కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టం అవుతుందన్నారు. ఇప్పటి నుండి అధికారులు గ్రామాలను సందర్శించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహణ కల్పించాలని లేదంటే సహించేది లేదని అన్నారు. ప్రతి రోజు గ్రామాలలో ఉపాధి హామీ పనులు ఏ మేరకు జరుగుతున్నాయో నివేదికలు తయారు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసం ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. అలాంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ సభలు ఏర్పాటుచేసి జాతీయ ఉపాధి పథకం పట్ల అవగాహణ కల్పించాలన్నారు. ఈ పథకంలో పాడి పరిశ్రమ పోట్టేలు, మేకలు తదితర వాటిని పెంచడానికి ప్రభుత్వం చెట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తుందని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. రైతు పడే కష్టాలకు ఫలితం వచ్చేలా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఈ విశయంలో ఉద్యోగులు కూడ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వహిస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని సరిహద్దుల్లో సైనికుల సక్రమంగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. పట్టణానికి వచ్చే ప్రతి పంట పల్లెల నుంచి వస్తున్న వాస్తవాన్ని గ్రహించాలని అధికారులకు సూచించారు. కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తాము చెట్లను నాటుతున్నామని కానీ ఒక వారం అనంతరం కనపడకుండా పోతున్నాయని అన్నారు. వీటి గురించి అధికారులు శ్రద్ధ వహించాలని తెలిపారు. చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు. ఈ సంధర్భంగా డ్వామా ఏపీడీ జుబేదా మాట్లాడుతూ రైతులకు అవసరమైన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన షెడ్ల నిర్మాణం రేపటికి మంజూరైన నగదు మరియు సబ్సిడీలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, డ్వామా శాఖ అధికారులు నాగరత్నమ్మ, జుబేదా, మండల అభివృద్ధి అధికారి కులాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు నిలయాలు మహిళా మార్టులు

- ఊసే లేని ఆడిట్ - నిధుల దుర్వినియోగంపైన విచారణ జరిపిస్తాం - టిడ్కో లబ్ధిదారులకు త్వరలో కట్టిన డబ్బులు ఇప్పిస్తాం

**పులివెందుల, జులై 30, ప్రభాతవార్త ఃఃః

త్రాగునీరు సమస్య పరిష్కరించిన మంత్రి రామ్ ప్రసాదురెడ్డి

లక్కిరెడ్డిపల్లె,జులై 30,ప్రభాతవార్త:

మండలంలోని పందిళ్లపల్లె పంచాయతీలోని జే వడ్డేపల్లె,నల్లగుండ్లపల్లెలో రెండు సంవత్సరాలుగా త్రాగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో త్రాగునీరుతో చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు దీంతో రాయచోటి శాసన సభ్యులు,రవాణ,యువజన, క్రీడాశాఖ మంత్రి మండి రామ్ ప్రసాదు రెడ్డి చొరవతో ఆయన సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాదు రెడ్డి మంగళవారం నల్లగుండ్ల పల్లెలో మంచినీటి బోరు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటితో ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాలకు మండిపల్లె కుటుంభం దాహం తీర్చిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాదురెడ్డి మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలంలో త్రాగునీరుతో ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో తక్షణమే మంచినీటి బోర్లువేసి ప్రజల దాహం తీరుస్తామని ఆయన అన్నారు.అంతేకాకుండా మారుమూల ప్రాంతాలలోని సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరిస్తామన్నారు.ఎగువ వడ్డెపల్లె నుంచి వాయిల్రాజుగారిపల్లె,జే వడ్డేపల్లె గ్రామాలకు తొందరిలో రోడ్లు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు వెంటనే పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మధ్యన్మోహన్ టిడిపి నాయకులు చెన్నకిష్టారెడ్డి,శేఖరెడ్డి,పంధిళ్లపల్లె గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

55వ సారి రక్తదానం చేసిన సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్

రాయచోటి, జులై 30, ప్రభాతవార్త:

ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూసూద్ జన్మదినం సందర్భంగా రాయచోటి పట్టణం దీపా బ్లడ్ బ్యాంక్‌లో 55వ రక్తదానం చేయడం జరిగిందని సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా డా.సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ ఇది తన 55వ రక్తదానమని, మరియు రక్తదానం గురించి అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అప్పుడే ఈ రక్త కొరత లేని సమాజం నిర్మించవచ్చని తను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోటాలీవుడ్ కొరియోగ్రాఫర్ షేక్ రేష్మా, సంఘ సేవకుడు భూపతి యాదవ్, దీప బ్లడ్ బ్యాంక్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, టెక్నీషియన్లు నవిత, నరేష్, వెంకటేష్, రెడ్డప్పలు పాల్గొన్నారు.

వీరబల్లి కొత్త చెరువును కాపాడండి సారూ..

– ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

రాయచోటి, జులై 30, ప్రభాతవార్త:

వీరబల్లిలోని సుగాలి తాండా సమీపాన గల కొత్త చెరువును కాపాడండి సారూ అంటూ టీడీపీ ఉపాధ్యక్షులు దుర్గం ఆంజినేయులు మరియు కొంత మంది మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదులో చెరువుకు చుట్టుపక్కల ఉన్న వారు చెరువు మొరవ రాళ్లు పీకేసి పూర్తి స్థాయిలో జరుగు ఆక్రమణ చేస్తున్నారని ఇది వరకే ఆక్రమణలో మునిగి చెరువు పూర్తి స్థాయిలో ఆక్రమణ జరుగుతుందని అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో మరికొన్ని రోజుల్లో చెరువు లేకుండా పోయే సూచనలు ఉన్నాయని వారు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి చెరువును ఆక్రమణకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సూచనలు

పెండ్లిమర్రి, జులై 30, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని ఆర్‌బీకే పరిధిలోని పద్మావతి మహిళా రైతుకు మండల అగ్రికల్చర్ అధికారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వంగ పంటకు జీవామృతం డెమో చేయించడం జరిగింది. మండల వ్యవసాయాధికారి ఓబులేసు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను పాటించాలని రైతులకు తెలిపారు. జీవామృతం వాడడం వలన భూసారాన్ని పెంచుకోవచ్చన్నారు. ధన జీవామృతం చేసుకునే విదానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గంగాధర్‌రెడ్డి, వీహెచ్ఏ వసంత, ఎన్ఎఫ్ఏ సందీప్, గంగిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె,జులై 30,ప్రభాతవార్త:

చర్మవ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏపిమోడల్ స్కూల్లో బాలుర విద్యార్థులకు చర్మవ్యాదులు, కుష్ట, లెప్రసి వ్యాదుల పట్ల అవగాహన కల్పించి చర్మవ్యాదుల పరిక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సిద్దయ్య మాట్లాడుతూ చర్మంపై తెల్లటి పొడలు ఉన్న వాటిని ఆసుపత్రికి వెళ్లి పరిక్షించుకోవాలన్నారు.చర్మం పైనున్న తెల్ల పొడలపై స్పర్శ లేకున్న వెంటనే డాక్టర్ను సంప్రదించాలన్నారు.కుష్టవ్యాది పట్ల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఎవరైన కుష్టవ్యాది గ్రస్థులు ఉంటే వారని వెలియకుండా ఆదరించి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిహెచ్ఒ కుమారి,ఏఎన్ఎం ఉమామహేశ్వరి,ఆశావర్కర్,విద్యార్థులు పాల్గొన్నారు

తంబళ్లపల్లెలో వంద శాతం పెన్షన్లు పంపిణీ చేద్దాం

– ఎంపీడీవో కృష్ణమూర్తి

తంబళ్లపల్లె, జులై 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఆగస్టు 1వ తేదీ సాఆజిక వృద్దాప్య, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పెన్షన్లు సాయంత్రానికి వంద శాతం పంపిణీ కోసం సచివాలయ అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎంపీడీవో కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం ఆయన ఉద్యోగులతో సమీక్ష జరిపి జులై 31వ తేదీ బ్యాంకుల నుంచి పెన్షన్లు మొత్తాన్ని డ్రా చేసి ఆగస్టు 1న ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ సమీక్షలో ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, వివేకానంద, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూళనమే లక్ష్యం

హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి

మదనపల్లెక్రైం, జులై 30 ప్రభాతవార్త :

సమాజంలో క్షయవ్యాధి నిర్మూళన కోసమే బిసిజి టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫి, టిబి పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మున్సిపాలిటి పరిధిలోని ఈశ్వరమ్మకాలనీ 104సేవలను దొంతివీధిలో మక్కా మసీదు, ఈశ్వరమ్మకాలనీలోని రహమతీయ మసీదు నందు శివాజీనగర్‌లో పోలేరమ్మగుడి వద్ద ఉన్న ప్రజలకు ఏస్టేట్‌లోని గోకుల్‌దాస్ పనిచేస్తున్న ఉద్యోగులకు పెద్దలకు బిసిజి టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమ, గురువారాల్లో ఈ టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మనచెర్వు వైద్యులు డాక్టర్ ఫారఖ్, హెచ్‌విలు వనజ, తరుణ్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా శ్రీనివాసరావు

రామసముద్రం, జులై 30 ప్రభాతవార్త :

మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఇదివరలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాసులు అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్ళడంతో కార్యాలయంలో డిటిగా పనిచేస్తున్న శ్రీనివాసరావును అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారి అయ్యాయి. దీంతో ఆయన ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

వైకాపా భూ అక్రమాలపై ఉక్కు పాదం మోపుతాం

– టీడీపీ నాయకుల శపథం

తంబళ్లపల్లె, జులై 30, ప్రభాతవార్త:

టీడీపీ కూటమి రైతు కూలీ ప్రజా ప్రభుత్వం నడుస్తోందని గత వైకాపా పాలనలో నాయకులు చేసిన భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపి ఆ భూములను నిరుపేదలకు పంచి పెడతామని టీడీపీ నాయకులు మంగళవారం ఉద్ఘాటించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది శూన్యమని భుఉూఏ ఆక్రమణలు, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియాతో కోట్లు కొల్లగొట్టారని భవిష్యత్తులో చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌లు నీతివంతమైన పాలనలో అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించక తప్పదని వారిపై ప్రజా కోర్టులో నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలో తంబళ్లపల్లె ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి నాయకత్వంలో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో ఊపందుకున్న సామాజిక సర్వే

తంబళ్లపల్లె, జులై 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో మంగళవారం 21 పంచాయతీలలో ఎస్ఆర్పీ సుబ్బారావు ఆదేశాల మేరకు డీఆర్పీలు సామాజిక సర్వేలో భాగంగా ఉపాధి హామీ పనులు స్థానిక వీఎస్ఏల సహకారంతో తనిఖీ చేపట్టారు. ఉదయం మండలంలోని 1204 ఉపాధి హామీ పనులతో పాటు పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు సామాజిక పెన్షన్లను సైతం తనిఖీలో భాగంగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో ముఖాముఖి చర్చించి నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నారు. ఉపాధి హామీ పనుల తనిఖీలలో భాగంగా ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజల సలహాలు సూచనలు స్వీకరిస్తూ సర్వే జరుపుతున్నారు.

రైతాంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్‌విఆర్‌కళ్యాణ మండపంలో రాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మేళనలో భాగంగా రెండవ రోజు రామక్రిష్ణ ముఖ్యఅతిదిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి పదేళ్ళ పాలనలో దేశంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఢిల్లీ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. దేశ ప్రధాని మోడీకి ఎటువంటి విజన్ లేదన్నారు. దేశ సంపద అంతా కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే మోడీ ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. దేశ రాజకీయాలను కార్పోరేట్లు శాశిస్తున్నాయన్నారు. వారి ప్రయోజనాలకోసమే బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తోందన్నారు. పదేళ్ళుగా ఎవరి సమస్యలు పట్టించుకోలేదన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడమే వారి పని అన్నారు. రాష్ట్రంలో గత వైకాపా పాలనలో అరాచక పాలన సాగిందని పరిపాలన మొత్తం గాలికి వదిలివేశారన్నారు. రాష్ట్రానికి న్యాయం జరగాలంటే కేంద్ర బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు అప్పుకాకుండా గ్రాంటుగా ఇవ్వాలన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, కెవి.ప్రసాద్, రాష్ట్ర నాయకులు కాటమయ్య, జమలయ్య, జగన్నాధం, రామానాయుడు, అప్పలనాయుడు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, టి.క్రిష్ణప్ప,సాంబశివ, గంగారెడ్డి మురళీ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :

ప్రజలు విన్నవించే సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గంలోని పలువురు ప్రజలు పలు సమస్యలపై అర్జీలు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన ప్రజాసమస్యలను పరిశీలించి ఆయా శాఖ అధికారుల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు విన్నవించినా గడువులోపల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మౌళికవసతుల కల్పనకు తక్షణం చర్యలు తీసుకొంటామన్నారు. అదే విధంగా అర్హులుగా ఉన్నవారికి సంక్షేమ పథకాల మంజూరుకుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డులోనూ పర్యటించి ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

గుజిడిలో అగ్నిప్రమాదం : రూ.2లక్షలు ఆస్థినష్టం

మదనపల్లెక్రైం, జులై 30 ప్రభాతవార్త :

పట్టణంలోని గొల్లపల్లె రింగ్‌రోడ్డులో ఓ గుజిరిలో సోమవారం అర్థరాత్రిలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు రెండులక్షలకు పైగా ఆస్థినష్టం జరిగింది. అగ్నిమాపక అధికారి శివప్ప, రెండవ పట్టణ సిఐ యువరాజ్ తెలిపిన కథనం మేరకు స్థానిక గొల్లపల్లెలో కాపురం ఉన్న సయ్యద్ హుస్సేన్ గుజిరి వ్యాపారం చేస్తున్నాడు. రాత్రి 10గంటల ప్రాంతంలో కరెంటు షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు ఎగిసిపడి సామాగ్రి కాలిపోయింది. సమాచారం అందుకొన్న రెండవ పట్టణ సిఐ యువరాజ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకొన్నారు.

ఘనంగా పీర్ల పండగ

ములకలచెరువు, జులై 30 ప్రభాతవార్త :

మండలంలోని పాత ములకలచెరువు, దేవులచెరువు ప్రాంతాల్లో మొహరం సందర్భంగా పీర్ల పండగను గ్రామస్థులుపెద్ద ఎత్తున కన్నుల పండగలా జరుపుకొన్నారు. పాత ములకలచెరువులో నిర్వహించిన పీర్ల పండగ మంత్రి గిరిధర్‌రెడ్డి, మంత్రి ప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను హిందూ, ముస్లిం సోదరులు ఐక్యమత్యంతో జరుపుకునే పండగ చాలా విశేషం. రాత్రిపూట ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో మంటలు మండించి చిన్నా,పెద్దలు అగ్నిగుండం చుట్టూ తిరుగుతారు. ఐదురోజులు పాటు జరిగే ఈ పండగను చూసేందుకు గ్రామస్థులు తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఊరేగింపుగా తీసుకెలుతారు. అలా తిప్పిన పీర్లనుచావిడిలో కొలువుదీరిన అనంతరం పూజలు చేస్తారు. ఈ వేడుకల్లో గ్రామస్థులు సంబరాలతో మునిగిపోయారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఈ పండుగను వేడుకలుగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఘనంగా అడికృత్తిక ఉత్సవాలు

చిట్వేలి, జులై 30, ప్రభాతవార్త:

అడికృత్తిక శుభతిథి సందర్భంగా చిట్వేలిలో పలు చోట్ల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సోమేశ్వర స్వామి శివాలయంలో శ్రీవల్లీదేవ సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వాసతీ మాత ఆలయంలో ఆర్యవైశ్యులు స్వామి అమ్మవార్లకు పూజాది కార్యక్రమాలతో పాటు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి సాయంత్రం ప్రధాన వీధుల్లో కల్యాణోత్సవ విగ్రహాలను ఊరేగింపు చేశారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును గౌరవించాలి

మాల విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షులు నరేష్

మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించాలని మాల స్టూడెంట్స్ ఫెడరేషన్ రాలయసీమ అధ్యక్షులు మలతోటి నరేష్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పును గౌరవించకుండా కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణ అంశం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మళ్లీ ఎస్సీ వర్గీకరణచేస్తామని ప్రయత్నాలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాల్సిన ఇతర డిమాండ్స్‌ను అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి రూ.10లక్షలు గృహనిర్మాణం కోసం కేటాయించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి యమలా చంద్రయ్య, గుండా మనోహర్, మల్లెల మోహన్, రామచంద్ర, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

డిసెంబర్ 31లోపు ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయండి

ఎంపిడిఓ పోలప్ప

ములకలచెరువు, జులై 30 ప్రభాతవార్త :

ఇళ్ళులేని నిరుపేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ళ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఓ పోలప్ప తెలిపారు. మొలకలచెరువు మండలంలోని వేపూరుకోట, బురకాయలకోట గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్న ఇళ్ళను ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హౌసింగ్ అధికారులు, ఇంద్ల లబ్దిదారులతో మాట్లాడుతూ ఇళ్ళనిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. గునాది, గోడలు, మోల్డింగ్ పనులు పూర్తి చేసినా ఇంతవరకు బిల్లులు పడడం లేదని, బిల్లులు మంజూరు అయితే పెండింగ్‌లోని పనులను పూర్తి చేసుకొంటామని నిర్మాణాలకు బిల్లులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇళ్ళ నిర్మాణ దారులు ఎంపిడిఓకు తెలిపారు. ఇళ్ల నిర్మాణదారులకు బిల్లులు ఎప్పటి కప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు తెలిపారు. ఎంపిడిఓ వెంట హౌసింగ్ ప్రత్యేక అధికారి, ఆర్‌డ్యుఎస్, హౌసింగ్ ఏఈ ఇళ్ళ లబ్దిదారులు పాల్గొన్నారు.

మ్యాచ్ గెలిచి కప్పుకొట్టారు...మన్ననలు పొందారు

రామసముద్రం, జులై 30 ప్రభాతవార్త :

రామసముద్రం మండలానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు కర్నాటక రాష్ట్రంలోని నిర్వహించిన క్రికెట్‌టోర్నమెంటులో కప్పు కొట్టారు. గ్రామస్థులు మన్ననలు పొందారు. హోరా హోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడి కప్‌ను కైవసం చేసుకొన్నారు. ఈ విజయాన్ని ఎంపిటిసి దొడ్డిపల్లె ఆనంద కుమారుడు క్యాప్టన్ రంజిత్‌కుమార్ జట్టును ముందుండి నడిపి ట్రోపీ కైవసంకు బాటలు వేశారు. బెస్ట్ బ్యాటమెన్‌గా రంజిత్‌కుమార్, పృధ్వి, బెస్ట్ బౌలర్లు హేమంత్‌రెడ్డి, వెంకటేష్, వినయ్‌కుమార్, అల్‌రౌండర్‌గా చరణ్, వల్లాల దర్శన్(విన్నూ) బెస్టు ఫీల్డర్‌గా, వీరిని ఎంపిటిసి, క్రికెట్ అభిమానులు, స్నేహితులు అభినందించారు.

తెదేపా అభిమానులపై వైసీపీ నాయకుల దాడి

పీలేరు,జూలై 30 ప్రభాతవార్తఃఃః

కుష్ఠు వ్యాధిని సమూలంగా నిర్మూలించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

ఖాజీపేట, జూలై 30, ప్రభాతవార్త:

కుష్ఠు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిబాబు పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో ఉన్న పుల్లూరు, అప్పనపల్లి సచివాలయంలోని పుల్లూరు గ్రామంలోని లెప్రసీ నస్పెక్టెడ్ కేసు నిర్ధారణ చేయడం జరిగిందని డాక్టర్ ముబీన్ అన్నారు. వ్యాధిపై అపోహాలు, మూఢ నమ్మకాలు విడనాడాలన్నారు. జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం జూలై 18వ తేది నుండి ఆగస్టు నెల రెండవ తేది వరకు జరుగుతుందని లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపైన్(ఎల్‌సీడీసీ) డాక్టర్ విక్టర్ మనోహర్ తెలిపారు. గ్రామంలో కుష్ఠు వ్యాధికి సూచనలు, సలహాలు తెలియజేశారు. సర్వే 65% ఉంది 100% చేయాలని ఆదేశించారు. డిస్ బులిటి ప్రెవెన్షన్ మెడికల్ రెహాబిటేషన్(డీపీఎంఆర్) గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సంబంధించి వైద్య, ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సచివాలయం సిబ్బంది కలిసి సర్వేలు నిర్వహించి, ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ ఏఎన్ఎంలు, యంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి పోయి కుష్ఠు వ్యాధిపై సర్వే చేస్తున్నారని, ఖాజీపేట మండలాన్ని కుష్ఠు వ్యాధి రహిత మండలంగా ఉండేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. ఎవరికైన చర్మముపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మరిసే జిడ్డు చర్మం, చెవులపై వీపుపై ఎదపై నొప్పి లేని బొడిపెలు(నూడుల్స్), రాగివర్ణంలో ఉండే పొడలు, మచ్చలు, పాలిపోయిన, దురద లేని మచ్చలు, మొద్దుబారిన మచ్చలు, ముక్కుదిబ్బడ ముక్కులోని నుండి రక్తం కారడం, కాళ్లు,చేతులు తిమ్మిర్లు లేక జొములు కలిగిఉండుట, చల్లని లేదా వేడి వస్తువులు గుర్తించలేకపోవడం చేతులు నుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం తెలియకుండా చేతులు, కాల్లలో బొబ్బలు రావడం, చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలి. కుష్ఠ వ్యాధిగ్రస్తుల్ని సకాలంలో గుర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించాలని ప్రారంభదశలో వ్యాధిని కనుగొని

చికిత్స చేస్తే అంగవైకల్యం నివారణ చేయవచ్చు అని డాక్టర్ ముబీన్ తెలిపారు. మండలంలో స్టాప్ డయేరియాకు సంబంధించిన కార్యక్రమంను వివరిస్తూ నీటిని కాచి చల్లార్చి తాగాలని, తాజాగా ఉండే ఆహారం తినాలని ప్రజలకు తెలిపారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్సలు తీసుకోవాలన్నారు. గ్రామంలో అంటు వ్యాధులు ప్రభలకుండా అవగాహన కోసం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం, హెల్త్ సూపర్‌వైజర్స్ కృష్ణ ప్రియ, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మహిళల అక్రమరవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి

గాలివీడు, జులై 30(ప్రభాతవార్త):

మహిళల అక్రమరవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వరరాజు సారథ్యంలో రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమరవాణా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి పిల్లి నాగరాజు, సర్పంచ్ లక్ష్మీదేవమ్మలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో మహిళలు, బాలికలు అక్రమరవాణాకు గురవుతున్నారంటే ఆర్థిక అసమానతలే ముఖ్య కారణం అన్నఆరు. అంతేగాక బలవంతపు శ్రమ, దోపిడీ, లైంగిక దాడులు, గృహ బానిసత్వం, పేదరికంతో ఇబ్బందులు పడుతున్న బలహీనమైన మహిళలు, బాలికలను లక్ష్యంగా చేసుకుని ఈ అక్రమరవాణా సాగుతోందన్నారు. ఇంకా పిల్లలను లక్ష్యంగా చేసుకొని భిక్షాటన, అవయవాలు దొంగలించడం వంటి చర్యలు కూడా పరిపాటిగా మారిపోయిందన్నారు. ఈ చర్యల పట్ల మహిళలు, బాలికలు, చిన్నపిల్లలు అవగాహన కలిగిఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నపిల్లలకు వివాహం చేయడం, బాలకార్మికులుగా మార్చడం కూడా చట్టవిరుద్ధమని ఐసీడీఎస్ సిబ్బంది గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో రీడ్స్ సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు, సీడీపీఓ పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

14 మామిడిచెట్లు నరికివేత

గాలివీడు, జులై 30(ప్రభాతవార్త):

మండలంలోని అరవీడు గ్రామంలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన షేక్ షబ్బీర్‌అహమ్మద్‌కు చెందిన 14 మామిడిచెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసినట్లు బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు షబ్బీర్ అహమ్మద్ జీవనోపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. తన భార్యా బిడ్డల కుటుంబపోషణ కోసం తన పొలంలో 140మామిడిచెట్లను పెంచుకుంటున్నారు. అయితే సోమవారం వేకువజామున గుర్తు తెలియని వ్యక్తులు అందులో 14 చెట్లను నరికివేసినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నారు. ఆరు సంవత్సరాల వయస్సు కలిగి దాదాపు రూ.2 లక్షల విలువజేసే 14 మామిడిచెట్లు ఇప్పుడిప్పుడే చేతికందాయనుకున్న తరుణంలో ఇలా నరికివేయడంతో తమ కుటుంబం ఆర్థికంగా నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సరస్వతిపల్లి, కుమ్మరపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు

రామాపురం, జులై 30, ప్రభాతవార్త:

ఈఓపీఆర్డీ ఉషారాణి ఆదేశాల మేరకు మండలంలోని సరస్వతిపల్లె, కుమ్మరపల్లి పంచాయతీలో సర్పంచులు మునీర్‌బాషా, ముక్కోటి భారతి, పంచాయతీ సెక్రటరీ సూరం సంజీవరెడ్డి, బి.సాయి దీపక్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు మంగళవారం నిర్వహించారు. సరస్వతిపల్లి, కొమ్మరపల్లి పంచాయతీలోని ప్రతి పల్లెలో గ్రామంలో వీధుల్లో ఉన్న చెత్తా చెదారం ఊరు ఆనుకొని ఉన్న దిబ్బలు, కంప చెట్లు తొలగించి గుంతలు ఉండే చోట బ్లీచింగ్ సున్నం చల్లించారు. కంప పొదలను జేసీబీ సహాయంతో తొలగించి కూలీలతో పనులు చేపట్టి వాటిని తొలగించారు. అలాగే కుమ్మరపల్లిలో రక్షిత మంచినీటి మినీ ట్యాంకును కూలీల ద్వారా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

రామాపురం, జులై 30, ప్రభాతవార్త:

రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంటు కార్యదర్శి తుమ్మల ఓబులేసు అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ హయాంలో పేద ప్రజలకు పక్కా గృహాల కోసం పట్టణంలో ఒక సెంటు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు ఇచ్చారని ప్రస్తుతం జగన్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోవడంతో గృహాలు వివిధ దశలోనే ఆగిపోయాయన్నారు. తెదేపా ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లుతో పాటు ఒక్కో గృహానికి రూ.4లక్షలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి రాంప్రసాద్‌రెడ్డిలకు అన్నమయ్య జిల్లా తరుపున ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు నాగభూషణ్‌రెడ్డి, మండల యువ నాయకుడు దేవదర్శన్‌రెడ్డి, బసిరెడ్డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిషన్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్‌ను తొలగించాలి

జమ్మలమడుగు, జులై 30, ప్రభాతవార్త:

స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని మైలవరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ మైలవం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో గత 3 సంవత్సరాలుగా ఎలక్ట్రీషియన్ అసిస్టెంట్ ట్రైనింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే కిరణ్ విద్యార్థులను కళాశాలకు రండని చెప్పకుండా రాకపోయినా ఇబ్బంది లేదు. ఎగ్జామ్ రాయిస్తాం డబ్బు పెట్టు.. పట్టా పట్టు అనే నినాదంతో వ్యవహరిస్తూ విద్యార్థుల వద్ద అటెండెన్స్ షార్ట్ ఏజ్ ఫీజ్‌ని రూ.5వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తు విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, ఆర్డీడీలు విచారణ జరిపి విద్యార్థుల దగ్గర గత కొన్ని సంవత్సరాలుగా ఎంత డబ్బు వసూలు చేశారో వసూలు చేసి చర్యలు తీసుకోవాలని వారిని విధుల నుంచి తొలగించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నాయకులు లింగమయ్య, బాబు, చంద్ర పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా వ్యక్తికి గాయాలు

ముద్దనూరు, జూలై 30, ప్రభాతవార్త:

మండలంలోని సోంపల్లె గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి అనే రైతు మంగళవారం నాడు ట్రాక్టర్ మరమ్మత్తులు చేయించుకోవడం కోసం ముద్దనూరు టౌన్‌కు వచ్చి మరమ్మత్తులు చేయించుకొని తిరుగు ప్రయాణంలో మండలం పరిధిలోని నల్లబల్లె కంకర మిషన్ సమీపాన ఎదురుగా వస్తున్న వాహణాన్ని తప్పించబోయి అదుపు తప్పి బ్రిడ్జిలో ట్రాక్టర్ బోల్తా పడింది. వెంటనే స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా అతన్ని ముద్దనూరులో ప్రథమ చికిత్స అనంతరం ఆంబులెన్స్‌లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనా స్థలాన్ని ఏఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు.

గిరిజన మారుమూల తాండాలకు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలి

- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డిమాండ్

కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:

స్థానిక ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏఐబీఎస్ఎస్ కడప జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దానిపై వెంటనే స్పందించాలని వారు కోరారు. కడప జిల్లాలో గిరిజన గవర్నమెంట్ బాయ్స్ హాస్టల్ వసతి గృహాలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మైదాన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులను న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసన్న, చంటి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:

నగరంలోని ఆర్‌కేనగర్, 49వ రేషన్ షాపును, అలాగే రామాంజనేయపురంలో రేషన్ షాపును మంగళవారం కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి రోడ్లు, డ్రైనేజీ పలు సమస్యలు తెచ్చారు. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షాపు డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల కోసం సుదర్శన హోమం, నవ కలశ స్వప్నము

నందలూరు, జులై 30, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, అయురారోగ్యాలు ఉండాలనే ఉద్దేశంతో ఈ సుదర్శన హోమం సోమవారం, మంగళవారం చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. ఈ హోమం చేయడం ద్వారా ప్రజలకు కష్టాలు తొలగి సంతోషంగా ఉండాలని, వారి జీవన విధానాన్ని మార్పులు వచ్చి ఎంతో ఉన్నతంగా ఉంటుందని అన్నారు. రైతులు తమ పాడి-పంటలు బాగా ఉండేలా ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అనుభవం, సమర్థ కలిగిన నాయకుడు రాష్ట్రంలో పాలన సాగిస్తున్న వేల ప్రజలందరూ మంచి జీవనం సాగించాలని, ఆయన కోరారు. దుష్ట పాలన నుండి ప్రజలు విముక్తి పొందారని, ముందు ఇంకా మంచి రోజులు రానున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటారు. అందులో భాగంగా గ్రామాల్లో నివసించే వారికి 3 సెంట్లు,పట్టన ప్రాంతాల్లో ఉండే వారికి 2 సెంట్ల ఇంటి స్థలం కేటాయించడం హర్షనీయం. ఇండ్లు నిర్మించేందుకు రూపాయలు 4 లక్షలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నందలూరు రైల్వే కేంద్రం పూర్వ వైభవం కోసం కృషి

నందలూరు, జులై 30, ప్రభాతవార్త:

నందలూరు రైల్వేస్టేషన్‌లో మంగళవారం రైల్వే స్టేషన్ మేనేజర్ కే కమలాకర్ రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ ఆధ్వర్యంలో స్టేషన్ కన్సల్టెటివ్ కమిటీ సభ్యులు బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ డాక్టర్. అరిగే రాంప్రసాద్, నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ముంగి సుబ్బరాయుడు, మురళి, రైల్వే ఆర్.పి.ఎఫ్, ఏఎస్ఐ రవిబాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ నందలూరు మండలంలో రైల్వేకు సంబంధించి ఎంతో చరిత్ర ఉందని, రైల్వేకి అవసరమైన వసతులు బ్రిటీష్ కాలంలోనే ఇక్కడ ఏర్పాటు చేశారని అయినప్పటికీ ఇక్కడ రైళ్లు ఆగకపోవడం దురదృష్టకరమన్నారు.దీనిపై కేంద్రంలో ఉన్న బిజెపి నాయకులతో మాట్లాడి నందలూరు కి సముచిత న్యాయం చేకూరే విధంగా కమిటీ తరపున ప్రతిపాదనలు పంపుదామన్నారు. అలాగే ఆర్ యు బి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైల్వే స్టేషన్లో వెయిటింగ్ రూమ్ అనేది తప్పనసరి అని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. రైల్వేకి సంబంధించి సుమారు 300 నుంచి 450 ఎకరాల రైల్వే భూమి ఉందని దీనికి సంబంధించి కమిటీ తరపున ప్రతిపాదనకు పంపి ఏదైనా ఒక ఫ్యాక్టరీ వచ్చే విధంగా పోరాడుదామని వారు అభిప్రాయపడ్డారు.

సహాయ పడండి సారూ...

పీలేరు, జూలై 30 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని కలికిరిలోని నగిరిపల్లెలో సహాయపడండి సారూ అంటూ కేవి.పల్లె మండలం తిమ్మాపురంకు చెందిన వితంతు మహిళ ఆసియా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని వేడుకుంది. తన భర్త జాఫర్ (35) మూడు నెలల క్రితం ఓ ప్రమాదంలో మరణించగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తన కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నందుకు కతజ్ఞతలు తెలిపారు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు 9వ తరగతి చదువుతున్నారు, కుమార్తె 7వ తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారు. వారిని పోషించుటకు ఏదైనా ఉపాధి కల్పించాలని ఆమె తన పిల్లలతో కలిసి మంగళవారం నగిరిపల్లెలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని వేడుకున్నారు. శాసన సభ్యులు స్పందిస్తూ పిల్లల చదువుకు సహాయం చేస్తామని తప్పక ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ రిపోర్టర్ ఈసుబ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపిక

పీలేరు, జూలై 30 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మల్టీడే మెన్ జిల్లా జట్టు ఎంపికలో భాగంగా ప్రబాబుల్ మ్యాచ్‌ని వాల్మీకిపురం జీవీఎస్‌సీఎన్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎంపికైన జట్టు ఆగస్టు01న వెంకటగిరి లో జరిగే సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మీట్‌లో పాల్గొంటారని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో టర్ఫ్ పిచ్ ఉండటం చాలా శుభపరిణామం మనుముందు జిల్లా అసోసియేషన్ మంచి కార్యక్రమాలను వాల్మీకిపురం జీవీఎస్‌సీఎస్‌లో నిర్వహిస్తుంది. ఇక మీదట జిల్లా అంతట క్రికెట్ యాక్టివిటీస్ కార్యక్రమాలను అభివద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ ధర్‌కుమార్, శ్రీనివాసులు, సతీష్‌యాదవ్, ప్రకాష్, సునీల్‌కుమార్, సీనియర్ ఆటగాళ్లు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై కలెక్టరు విచారణ చేపట్టాలి

వేంపల్లె, జులై 30, ప్రభాతవార్త ఃి

వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనులకు చెందిన నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టరు విచారణ చేపట్టాలని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి కోరారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలకు చెందిన పనులు ఆగిపోవడంతో మంగళవారం ఆ పనులను రామము నిరెడ్డి, నాయకులు మహమ్మద్, ఇనయతుల్లా, డక్కారమేష్‌లు పరిశీలించారు. అలాగే ఆయా పాఠశాలల హెచ్ఎంలతో నిధుల ఖర్చుపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కింద మంజూరైన నిధులను కాంట్రాక్టర్లు దుర్వినియోగం చేసినట్లు చెప్పారు. పనులు పూర్తికాకుండానే ఎక్కువ డబ్బులను కాంట్రాక్టర్లు డ్రా చేసుకున్నట్లు చెప్పారు. బాలికల పాఠశాలకు అదనంగా 10 గదుల నిర్మాణాలకు దాదాపు రూ.1.16కోట్లు మంజూరైందన్నారు. జిల్లా కలెక్టరుతో పాటు సంబంధిత జిల్లా అధికారులు కూడా అదనపు గదుల నిర్మాణానికి చెందిన నిధుల ఖర్చుపై విచారణ జరిపి తప్పు చేసిన అధికారులపై, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గదుల నిర్మాణం వెంటనే పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి వచ్చిన సిమెంటు, కడ్డీలను కూడా అమ్ముకున్నారన్నారు. బాలికల హెచ్ఎం నారాయణమ్మ ఎన్నిసార్లు కాంట్రాక్టరుకు విన్నవించినా ఫలితం లేదని హెచ్ఎం తమ దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. పనులు చేయకుండా డ్రా చేసిన డబ్బులను రికవరీ చేయాలని కోరారు.

కలికిరిలో డీపీవో ధనలక్ష్మి సుడిగాలి పర్యటన

కలికిరి, జులై 30, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని పంచాయతీలలో అన్నమయ్య జిల్లా డీపీవో ధనలక్ష్మి సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా కలికిరి మేజర్ పంచాయతీలో పీఆర్-1 యాప్ మరియు ఓడీఎఫ్ ప్లస్ యాప్‌లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని డీపీవో తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి పంచాయతీ ఈవో గురుమోహన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా పంచాయతీలో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం విజబుల్ టీన్ గ్రామ పంచాయతీల్లో భాగంగా మండలంలోని మునోళ్లపల్లె పంచాయతీని సందర్శించి అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. మునోళ్లపల్లి, మర్రికుంటపల్లె ఎస్‌డబ్ల్యూటీసీ షెడ్లను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు, క్లాత్‌మిత్రలకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ పరశురాం, మేజర్ పంచాయతీ ఈవో గురుమోహన్, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, గోవర్ధన్, రేఖ, విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : డీపీవో

కలికిరి, జులై 30, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని డీపీవో ధనలక్ష్మి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం విజువల్ టీం గ్రామ పంచాయతీలో భాగంగా మునోళ్లపల్లె పంచాయతీని తనిఖీ చేసి పంచాయతీలో స్థానిక సర్పంచ్ శశికల, కార్యదర్శి రేఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్య పనులను తనిఖీ చేసి డీపీవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ ఎల్లమ్మ అమ్మవారి సేవలో డీపీవో

కలికిరి, జులై 30, ప్రభాతవార్త:

కలికిరి మండలం కేంద్రంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం అన్నమయ్య జిల్లా డీపీవో ధనలక్ష్మి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన డీపీవోను కలికిరి పంచాయతీ ఈవో గురుమోహన్, యువ నాయకుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికి అమ్మవారిని దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ : మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు

రైల్వేకోడూరు,జులై 30,ప్రభాతవార్త:

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపి పార్టీలు సూపర్ సిక్స్ అనే పథకాలను ఏర్పాటు లో అట్టర్ ఫ్లాప్ అయినాయని, అలా ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తున్నదని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలను మోసం చేసి బ్రతుకుతున్నారని ఆయన దుమ్మెత్తి పోశారు.ముఖ్యంగా రాష్ట్రంలో ఇసుక ఉచితమన్నారు,కానీ ఎక్కడ దాఖలాలు ఎక్కడ లేవని గ్యాస్ సిలండర్లు ఇవ్వడం లేదని రాష్ట్రమంతా చర్చలు జరుగుతుందని శ్రీనివాసులు అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉత్తిత్తి హామీలతో ప్రభుత్వాన్ని నడుపుతోందని ఇప్పటికే ప్రజలలో అసమ్మతి రాగాలు రేకెత్తిస్తున్నాయని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తిత్తి హామీలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని పనిచేస్తున్నదని అయితే 175 నియోజకవర్గాలలో ఉమ్మడి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైపోయిందని ఆయన అన్నారు. రాన్ననది జగన్ ప్రభుత్వమేనని ఈ విషయాన్ని ప్రతిపక్షాలు ప్రజలు నిర్ధారించారని అన్నారు.ముఖ్యంగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అవినీతి మోసకాలపు ప్రభుత్వాలను అమలు చేస్తున్నదని అన్నారు. భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వానికి తిరుగులేని మెజార్టీ రానున్నదని రైల్వేకోడూరు ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామిరెడ్డి ధ్వజరెడ్డి చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి, మండల నాగేంద్ర, సిహెచ్ రమేష్, కే.రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, మల్లు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రేగిపోతున్న మట్టి మాఫియా-పట్టించుకోని అధికారులు

ఖాజీపేట, జూలై 30, ప్రభాతవార్త:

ఖాజీపేట మండల పరిధిలో అక్రమ మట్టి దందారాయుళ్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాగులు, వంకలు, చెరువులను వదలకుండా వాటిని గుల్ల చేస్తున్నారు. కనిపించిన వంకల వద్ద యంత్రాల సాయంతో మట్

పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకు ఆదర్శంగా నిలవాలి

- అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం - కళాశాల ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ చేసిన విద్యార్థినులు

కడప, జూలై 30, ప్రభాతవార్త

చెట్ల పెంపకమే భవిష్యత్ దరాలకు అందించే గొప్ప బహుమతి అని, పర్యావరణాన్ని కాపాడుకుని భావి తరాలకు మేలు చేయడమే గాక వారికి ఆదర్శంగా నిలవాలని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌధురి పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ క్షేత్ర కార్యాలయం, కడప ఆధ్వర్యంలో ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అ మ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేంద్ర చౌధురి, కళాశల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ సలీమ్‌బాష మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. పర్యావరణం- ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుందని, ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయటలో భాగ స్వాములు కావాలని ఆకాంక్షించారు. దేశంలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంచటంతోపాటు పర్యావరణ పరి రక్షణ కూడా అత్యంత ఆవశ్యకతమన్న ప్రధానమంత్రి మాటలు అక్షల సత్యాలని కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ నేపధ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, ఆ చాయా చిత్రాన్ని తీ సుకుని అమ్మ పేరిట ఒక మొక్క వ్యాష్ ట్యాగ్‌లను వినియోగించి సామాజిక మాధ్యమాలలో పంచుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయసిబ్బంది, కళాశల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశం

ముద్దనూరు, జూలై 30, ప్రభాతవార్త:

మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మంగళవారం నాడు సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సాగు చేసిన పత్తి పంటలో బెట్ట పరిస్థితి నుండి పంటను సంరక్షించుకోవడానికి ద్రవ జీవామృతంను పిచి కారి చేయించే విధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే రసం పీల్చే పురు గులు ఉధృతి నుండి పంటను సంరక్షించుకోవడానికి పసుపు రంగు జిగురు అట్టలు ఆయా రైతుల పొలా ల్లో ఏర్పాటుచేసేలా సిబ్బందికి సూచించారు. అలాగే గులాబి రంగు పురుగు ఉధృతిని గమనించడానికి ఒక ఎకరాకు 10లింగాకర్షక బుట్టలను రైతుల పొలాల్లో అమర్చే విధంగా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే పత్తి పంటలో పురుగులు నివారణను అరికట్టడం కోసం పక్షి స్థావరాలను ఏర్పాటు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రైతుకు సహజ పద్ధతుల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సాహించాలని సిబ్బందికి సూచించారు. అలాగే రైతులు రసా యనికి ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతులను అవలంభించి అలాగే క్రిమి సంహారక పురు గుమందుల వాడకం తగ్గించి సహజ సిద్ధంగా తయారుచేసిన కషాయాలు గురించి పూర్తి అవగాహన కల్పించి వాడకము పెంచేలా చూడాలని తెలిపారు. ఆయా గ్రామాల్లో నూతన పద్ధతులను అవలంభించి సాగు చేసే రైతుల వివరాలను గుర్తించి, వారి వివరాలు రైతు సేవా కేంద్ర సిబ్బంది దగ్గర పెట్టుకోవాలని తెలిపారు. అనునిత్యం రైతులతో మమేకమై సాగులో సలహాలు అందిస్తూ వారికి సేవకులుగా ఉండి సేవ లు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

కేవి.పల్లె, జూలై 30 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం ఆకస్మిక తనిఖీచేశారు. జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేస్తూ అక్కడ ఉన్న అటెండెన్సు, రిజిస్టర్స్, ఓపీ రిజిస్టర్స్‌ను, మెడిసిన్ రిజిస్టర్స్‌ను తనిఖీచేశారు. మందులు అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఈసందర్భంగా ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేస్తూ అక్క డ ఉన్న అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలినితో మాట్లాడుతూ పిల్లలందరూ సమయానికి వస్తున్నారా, ఏస మయాలకు భోజనం పెడుతున్నారు వంటి ప్రశ్నలు అడిగారు. పిల్లలకు ఎప్పటికప్పుడు పౌష్టికాహారం అం దించాలని గుడ్లు అందుబాటులో ఉండాలని ఈసందర్భంగా అండన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగు లకు ఆదేశించారు. మహిళా పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతినెల కనీసం రెండు సార్లు అయి నా అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేయాలని ఆదేశించారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలిక విద్యాల యాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యాలయంలో చదువుకుంటున్న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థు లతో మాట్లాడుతూ భోజనం బాగుందా లేదా పాఠశాలు బాగా చెబుతున్నారా లేదా వంటి ప్రశ్నలు అడిగా రు. సొంతంగా ప్రశ్నలు వేసుకుని విశ్లేషణాత్మకంగా చదువుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూ చించారు.

అంగన్‌వాడీ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

చిట్వేలి, జూలై 30, ప్రభాతవార్త:

చిట్వేలి మండల పరిధిలోని పలుచోట్ల ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆమె పవెంట గ్రేడ్-1 సూపర్‌వైజర్ వసుంధరమ్మ కూడా ఉన్నారు. నాగవరం పరిధిలోని తుమ్మకొండ, తుమ్మకొండ ఎస్టీ కాలనీ, సిద్దారెడ్డిపల్లి ఎస్టీ కాలనీ, కేవీఆర్ఆర్ పురం, దేవరాయపల్లి, నాగ వరం తదితర అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించా రు. ప్రీ స్కూలు హాజరు, సెంటర్ల నిర్వహణ, ప్రీ స్కూలు కాఆర్యక్రమాలు, మెనూ ప్రకారం భోజనం, వర్కరు హెల్పర్ శుభ్రత, అంగన్‌వాడీ పని వేళలు పాటించడం, రిజిస్టర్ల నిర్వహణ, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తదితర అంశాను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కేసీ కాలువకు మరమ్మత్తులు పూర్తి

దువ్వూరు, జూలై 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక సమీపంలో కేసీ కాలువలోని 11కమాన్ల వద్ద కాలువలోని రక్ష ణ గోడ 10రోజుల క్రితం దెబ్బతిని పడిపోవ డంతో దాని స్థాయిలో తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి చేసినట్లు కేసీ కాలువ అధికారులు తెలి పారు. 11కమాన్ల వద్ద వళ్లేరు నది ద్వారా నీరు పోతుంది. అలాగే పైన కేసీ కాలువ ప్రవహిస్తుం ది. కాలువ సమీపంలో రక్షణగా ఏర్పాటు చేసిన గోడ పడిపోయింది. దీంతో కేసీ కాలువ అధికా రులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. అం దులో భాగంగా పడిపోయిన చోట ఇసుకను బస్తాలలో నింపి రక్షణగా ఏర్పాటుచేశారు. ప్రస్తుతం కాలువకు నీరు విడుదల చేసేందుకు ఎటువంటి ఆటంకాలు లేవని అధికారులు తెలిపారు.

పింఛన్లను వంద శాతం పంపిణీ చేయాలి

దువ్వూరు, జూలై 30, ప్రభాతవార్త:

ఆగస్టు 1వ తేదిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణి చేస్తున్న పింఛన్లను 1వ తేదిన వంద శాతం పంపిణీ చేయాలని ఎంపీడీఓ సుగుణ శ్రీ అన్నారు. మం గళవారం పింఛన్ల పంపిణీపై పంచాయతీ కార్యదర్శులచే సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 7421 పింఛన్లు ఉన్నాయని వీటికి గాను 3కోట్ల 11లక్షల రూపాయాలు నిధులు విడుదల చేశా రన్నారు. ఎవరికి సంబంధించిన వారి మొత్తాలను 31వ తేదిన బ్యాంక్‌ల ద్వారా తీసుకొని 1వ తేదిన ఉదయం 6గంటలకే పంపిణీ చేయాలన్నారు. 1వ తేది 99 శాతం పూర్తి చేయాలని, మిగతా వాటిని 2వ తేది పంపిణీ చేయాలన్నారు. పింఛన్ల పంపిణీలో సచివా లయ సిబ్బంది కాని ఇతర సిబ్బంది కాని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 1వ తేది తెల్లవారుజాము నుంచే ఇళ్లవద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు.

రూ.22.21 లక్షల హుండి ఆదాయం

బ్రహ్మంగారిమఠం, జూలై 30 (ప్రభాతవార్త) :

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి దర్శనానికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా రూ.22.21లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ హుండీల లెక్కింపునకు దేవాదాయ శాఖ తిరుపతి ఇన్‌స్పెక్టర్ ఫణీంద్ర పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటాద్రిస్వామి, వీరభద్రయ్య స్వామి, మఠాధిపతి రెండవ భార్య మారుతి మహాలక్ష్మమ్మ, చెన్నూరుకు చెందిన శ్రీనివాస గోవింద సేవా సమితి చైర్మన్ బాల నాగిరెడ్డి వారి సమక్షంలో భక్తులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు బ్యాంక్ సిబ్బంది తదితరులు ఈ లెక్కింపు కార్యక్రమంలో లెక్కించడం జరిగింది. ఈ ఆదాయం భక్తులు కానుక రూపంలో సమర్పించింది కావున ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తున్నామని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.

వరద కాలువ నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

కడప కార్పొరేషన్, జూలై 30, ప్రభాతవార్త:

కడప ఆర్టీసీ ప్రవేశ ద్వారం (ఇన్ గేట్) వద్ద నుంచి విశ్వేశ్వరయ్య సర్కిల్ వరకు వరద నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రైనేజీ) ని నిర్మిస్తామని కడప కార్పొరేషన్ ఎగ్జిక్యూ టీవ్ ఇంజినీరు జి.ధనలక్ష్మి వెల్లడించారు. మంగళవారం కడప ఆర్టీసీ దగ్గర వరద కా లువ నీటి నిర్మాణానికి ఏర్పాట్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వరద నీరు, మురికి నీరు ఆర్టీసీ ప్రాంగణ ఆవరణలోకి వచ్చి చేరకుండా ని వారిస్తామని తెలిపారు. ప్రయాణికులకు అ సౌకర్యం లేకుండా చేస్తామన్నారు. బుగ్గవంక నుంచి కోటిరెడ్డి సర్కిల్, జిల్లా కోర్టు మీదుగా ఆర్టీసీ బస్టాం డు వరకు వరద కాలువ నిర్మాణం జరిగినట్లు చెప్పారు. మిగిలిన ఆర్టీసీ ఇన్ గేటు నుంచి విశ్వేశ్వరయ్య సర్కిల్ వరకు నిర్మించబోతున్నట్లు తెలిపారు. వరద కాలువను త్వరగా నిర్మించాలని సదరు కాంట్రాక్టరుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రత్నాల రాజు, డీఈఈ వేణుగోపాల్, ఏఈ ప్రతాప్‌రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నగరంలో వాటర్ టెస్టింగ్ రూమ్

కడప కార్పొరేషన్, జూలై 30, ప్రభాతవార్త:

స్వచ్ఛమైన సురక్షితమైన నీటి సరఫరా ప్రజారోగ్యానికి చా లా అవసరమని కడప కార్పొరేషన్ డీఈఈ కరీముల్లాఖాన్ అ న్నారు. కలుషిత నీటి వినియోగం ప్రమాదకరమైనదని, నీరు తాగడానికి, వంటకు ఆహార ఉత్పత్తులలో సంకలితంగా ఉప యోగించబడాలి, శుద్ధి చేయాలి. అందుకే కడప నగరంలో వా టర్ టెస్టింగ్ రూమ్ సాధారణ నిధులు రూ.9లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ల్యాబ్ పరికరాలకు రూ.3.6ల క్షలు అవుతుందన్నారు. కెమికల్, బ్యాక్టీరియల్, ఫిజికల్ వంటి అన్ని రకాల నీటి పరీక్షలు చేస్తామన్నారు. ఇందుకు అవసరమైన రెండు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని అగ్రిమెంట్ జరగాల్సి ఉందని చెప్పారు. వారం రోజుల్లో కడప వాసులకు అందుబాటులోకి రానుందని చె ప్పారు. తిరుపతిలో మాత్రమే వాటర్ టెస్టింగ్ రూం ఉందన్నారు. కర్నూలు, చిత్తూరు, కడప, ఒంగోలు, నెల్లూరు, ఒంగోలు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి తిరుపతి వెళ్లాల్సి ఉండేదన్నారు. ఇప్పుడు ఇలాంటిదే కడపలో వాటర్ టెస్టింగ్ రూం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ అంజ లికుమార్, ఏఈ దిల్షాద్‌లు పాల్గొన్నారు.

కడప నగరాన్ని శుభ్రంగా ఉంచాలి

కడప కార్పొరేషన్, జూలై 30, ప్రభాతవార్త:

నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు చేప ట్టాలని మురికి కాలువలు ఎప్పటికప్పుడు పూడిక తొలగించి వ్యర్థాలను ఎత్తివేయాలని, గృహాల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ తరలించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కడప కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమి షనర్, అదనపు కమిషనర్ కె.రాకేష్ చంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం కడప నగరంలో ఉదయం ఎన్జీవో కాలనీ, మృత్యుంజయకుంట, కోటిరెడ్డి సర్కిల్, మ ధ్యాహ్నం ఖలీల్ నగర్, అబ్దుల్ నబీస్ట్రీట్, నకాష్ గాంధీ ప్లాజాలలో పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాకేష్ చంద్ర మాట్లాడుతూ కోటిరెడ్డి సర్కిల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ట్రైన్ పనుల నిర్మాణ వ్యర్థాలను ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రత్నాల రాజు, ఈఈ ధనలక్ష్మి, డీఈఈ వేణుగోపాల్, ఏఈ ప్రతాప్‌రెడ్డి, పారిశుద్ధ్య అధికారులు, వర్కర్లు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలి

కాశినాయన, జూలై 30 (ప్రభాతవార్త) :

ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలపై సీఎం చంద్రబాబు ఎ ప్పటిలాగే యూటర్న్ తీసుకొస్తున్నారని అందుకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే భయమేస్తోందం టూ అబద్దాలు ఆడుతున్నారని వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి విమర్శిం చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా చం ద్రబాబు ఆ మాట అన్నా, కూటమి భాగస్వామి అయిన పవన్‌కళ్యాణ్ కనీసం నోరు మెదపడం లేదని ఆరోపించారు. కూటమి ప్రకటించిన పథ కాల అమలు సాధ్యం కాదని ఎన్నికలకు ముందే తమ పార్టీ పేర్కొందని, అయితే తనకు సంపద సృష్టించడం తెలుసంటూ చంద్రబాబు గొప్పలు చెప్పి ఇప్పుడు వాటిని వదిలేశారన్నారు. సంపద సృష్టించడం అంటే అప్పులు చేయడమేనా అని ప్రశ్నించారు. కానీ గతంలో మా ప్రభుత్వ హయాంలో కంటే ఎక్కువధర కోసం సరఫరా చేస్తున్నారు. తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది అమలు చేయడం లేదన్నారు. రైతుల ఖరీఫ్ సాగు ప్రారంభించినా, వారికి ఇప్పటివ రకు పెట్టుబడి సహాయం ఇవ్వలేదన్నారు. మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సహాయం కూడా ఇవ్వలేద న్నారు. ఇలా అన్ని వర్గాలను టీడీపీ కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మాట తప్పడం చంద్ర బాబు నైజమన్నారు.ఇప్పుడు టీడీపీ, ఎన్‌డీఏ కూటమిలో ఉన్నా ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆ నిధులను సాధించినట్లు గొప్పగా ప్రచారం చేసు కుంటున్నారు. రాష్ట్రంలో గత 50 రోజులుగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అని ధ్వజమెత్తారు.

అధిక పన్నుల భారానికి ముమ్మాటికి గత వైకాపా ప్రభుత్వమే కారణం

కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:

అధిక పన్నుల భారానికి ముమ్మాటికి గత వైకాపా ప్రభుత్వమే కారణమని టీడీపీ స్పోకెన్ పర్సన్ డా.జిలాన్‌బాషా అన్నారు. మంగళవారం కడప నగరం అప్సరా సర్కిల్ టీడీపీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం అద్దె ఆధార పన్ను విధానాన్ని రద్దు చేసి విలువ ఆధార పన్ను విధానాన్ని తీసుకురావడం ఈ అధిక పన్నుల భారానికి కారణం కాదా అని వైకాపా నాయ కులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రశేఖర్, డీఎస్ వల్లీ, బోనమ్ సిలాస్, మహబూబ్ బాషా, ప్రతాప్, సలీం, గంగరాజు, చిన్నబాబు, జయశేఖర్, నంద్యాల వేణుగోపాల్, శీను, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి కళ్యాణంకు హాజరైన జగన్‌మోహన్ రాజు

ఘనంగా సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణం

పుల్లంపేట, జూలై 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రెడ్డి పల్లె చె రువు గట్టు వద్ద ఉన్న దేవాలయంలో మంగళవారం సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు ముఖ్య అతిథి గా హాజరై స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చు ట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు వచ్చి స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణంకు హాజరైన భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రమైన పుల్లంపేటలోని శ్రీ పర్వత వర్ధిని దేవి సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వాముల వారి దేవస్థానంలో ఉదయం శ్రీవల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కళ్యాణం నిర్వహించారు. అనంతరం కళ్యాణంకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా సుబ్రమణ్యస్వామి పూజలు

పీలేరు, జూలై 30 ప్రభాతవార్తః

ఆడికత్తిక పండుగ పురస్కరించుకుని మంగళవారం స్థానిక వివేకానంద పా ఠశాల సమీపంలో ఉన్న అభీష్ట సిద్ధ వినాయకస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న శ్రీసుబ్రహ్మణ్యస్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉద యం స్వామికి విశేష అలంకరణలతో పాటు విశేష పూజలు జరిపారు. అభిషే కంలో పాల్గొన్న భక్తాదులకు ఆలయ అర్చకులు రమణస్వామి ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామి కర్పూరహారతులు ఇచ్చి స్వామి వారిని వరుసలో వెళ్లి దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షులు వెంకటరామయ్య, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి రంగన్న, భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీచెన్నకేశవస్వామి ఆలయ అధ్యక్షులు సిద్దవటం సుగుణాకర్, మునిరత్నం, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం

మదనపల్లె, జూలై 30 ప్రభాతవార్త :

శ్రీవల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి దేవస్థానంలో మం గళవారం ఆడికృత్తిక మహోత్సవం వైభవంగా జరిగింది. రూరల్ మం డలంలోని వశిష్టస్కూల్ ఎదురుగా ఆర్ఎస్ఎస్ నగర్‌లో వెలసిన సుబ్ర మణ్యం స్వామి ఆలయంలో ధర్మకర్తలు రాచపల్లె అనూరాధ, సుబ్రమ ణ్యంల ఆధ్వర్యంలో పూజలు వైభవంగా జరిగాయి. పూజలకు విచ్చే సిన వేలాది మంది భక్తులు అన్నదానం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలు ఏర్పాట్లు చేశారు. ఆడికృత్తిక సం దర్భంగా స్వామివారిని సుందరంగా అలంకరించారు. హరోహర వేలి మురగ అంటూ భక్తులు నినాదాలు చేసి స్వామివారిని దర్శించుకొ న్నారు. పూజా కార్యక్రమంలో మదనపల్లెతో పాటు తంబళ్లపల్లె, పుంగ నూరు, పీలేరు నియోజకవర్గాల భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మోదీ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

వేంపల్లె, జులై 30, ప్రభాతవార్త ః

ప్రధాని మోదీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు ఒరిగిందేమీ లేదని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత పదేళ్లుగా రాష్ట్రానికి మోదీ అన్యాయం చేయడమే కాకుండా ఈసారి బడ్జెట్‌లో కూడా అన్యాయం చేసిందన్నారు. రాజధాని అమ రావతికి గ్రాంట్ కాకుండా అప్పు ఇస్తానంటోందన్నారు. ప్రత్యేకహోదా ప్రస్తావనే లేదన్నారు. కడపలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంటు ఊసే లేదన్నారు. సెంట్రల్, గిరిజన యూనివర్శిటీలకు, ఐఐటి, ఐఐ ఎం, నిట్, ఎయిమ్స్‌లకు నిధుల కేటాయింపు లేదన్నారు. మోదీ పాలన చీకటి పాలన, తిరోగమన పాలన అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి మోదీ ప్రభుత్వంపై విరుచు కుపడ్డారు. మోదీ పాలనలో దేశం అప్పుల భారత్ అయిందని ఆయన అన్నారు.

సమాజానికి ఇచ్చే బహుమతి నేత్రదానం

వేంపల్లె, జులై 30, ప్రభాతవార్త ః

సమాజానికి మనమిచ్చే ఆఖరి బహుమతి నేత్ర దానమని స్నేహిత అమృతహస్తం నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు అన్నారు. వేంపల్లెలోని బొడ్డుచావిడి వీధికి చెందిన మొగలి రామసుబ్బమ్మ (93) మృతిచెందగా ఆమె కుమారులు రామబ్ర హ్మం, వీరబ్రహ్మం, రవీంద్రబాబు, కుమార్తెలు వీ రమ్మ, ఈశ్వరమ్మ, వీరకుమారి, వీరశోభ, విజయ లక్ష్మి, కోడళ్లు, ధనలక్ష్మి, కమలాదేవి, అల్లుళ్లు, ప ద్మనాభరావు, కుమార్, చంద్రశేఖర్‌లు నేత్రదానానికి అంగీకరించారు. దీంతో నేత్రసేకరణ కేంద్రం నిర్వా హకులు మృతదేహం నుండి కార్నియాలను సేకరించి అగర్వాల్ నేత్రనిధికి పంపారు.

వందశాతం పన్ను వసూళ్లపై దృష్టి సారించాలి

పులివెందుల రూరల్, జులై 30, ప్రభాతవార్త ః

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను, నీటిపన్ను వందశాతం వసూళ్లపై దృష్టి సారించాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి సూచించారు. పులివెందులలోని పలు వార్డులలో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజలు చేసే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని కోరారు. బాకరాపురం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.